క్లుప్తంగా

చురుగ్గా పంట బోదె తవ్వకం పనులు



కేపీ పాలెం నార్త్‌లో పంట బోదె తవ్వుతున్న ఉపాధి కూలీలు

మొగల్తూరు: మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి పనులు చురుగ్గా సాగు తున్నాయి. శని వారం మండలంలోని కేపీ పాలెం నార్త్, సౌత్, పేరుపాలెం సౌత్ గ్రామాలతో పాటు మొగల్తూరు లోని పలు ప్రాంతాల్లో పంట బోదె తవ్వకం పనులు చేపట్టారు. శనివారం కేపీ పాలెం నార్త్‌లో పంట బోదెలో మట్టి నిలిచిపోవడంతో పాటు గుర్రపు డెక్కను తొలగించి శివారు ప్రాంతాలకు సాగు నీరందేలా పనులు చేపట్టామని ఏపీఎం వెంకటేశ్వరరావు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి



ఉచిత వైద్య శిబిరంలో రోగికి సంబంధించిన ఎక్స్‌రేను పరిశీలిస్తున్న వైద్యులు

మొగల్తూరు: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గన్నాబత్తుల వెంకట ప్రసాద్ సూచించారు. శనివారం పేరుపాలెం సౌత్ గ్రామంలోని గన్నాబత్తుల కల్యాణ మండపంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పేరుపాలెం సౌత్‌తో పాటు పరిసర గ్రామాలనుంచి రోగులు తరలివచ్చారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, ఎముకలు, స్త్రీల వ్యాధి నిపుణులు సుమారు 300 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రెండో రోజు ఆదివారం కూడా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నాబత్తుల నందిని, డాక్టర్లు పునీత్, అర్జున్, ఎం.అభినవ కృష్ణ, అక్షిత, ఎం.అదిత్య, బి.అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో పారిశుద్ధ్య చర్యలు



దోమలమందు పిచికారీ చేస్తున్న దృశ్యం

పోడూరు: పోడూరు శివారు కొత్తపేటలో శనివారం పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది దోమల మందు పిచికారీ చేశారు. ఈ పనులను సర్పంచ్ కెట్టబత్తుల సువర్ణరాజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగీ, మలేరియా, వైరల్ జ్వరాలు రాకుండా గ్రామంలో అన్ని ప్రాంతాల్లోనూ దోమల మందు స్ప్రే చేస్తున్నట్టు చెప్పారు. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుస్తున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శి పి.రవి పనులను పర్యవేక్షించారు.

కోడి పందేల స్థావరంపై దాడి

పాలకొల్లు అర్బన్: మండలంలో లంకలకోడేరులో శనివారం కోడి పందేలు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు పాలకొల్లు రూరల్ పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి రూ.1200 నగదు, 15 కోడి కత్తులు, మూడు కోడి పుంజులు, 8 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కుడుపూడి సతీష్, రూరల్ ఎస్సై డి.హరికృష్ణ, పోలీస్ సిబ్బంది దాడిలో పాల్గొన్నారు. మండలంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్వహణపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని ఎస్సై హరికృష్ణ తెలిపారు. గంజాయి రవాణా, కోడిపందేలు, గుట్కా విక్రయాలు సమాచారం తెలిస్తే పోలీసులకు వివరాలు తెలియజేయాలని ఎస్సై కోరారు.

వెంకన్న ఆలయంలో భక్తుల రద్దీ

పెనుగొండ: సిద్ధాంతం వశిష్ఠా గోదావరి తీరంలోని శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. ఆలయం మెట్టు 11 శనివారాలు ప్రదక్షిణలు చేస్తే కోరికలు సిద్ధిస్తాయన్న నానుడి ఉండడంతో పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ అర్చకులు పెద్దింటి శేషాచార్యులు గోపూజ నిర్వహించి, స్వామి వార్లకు అభిషేకాలు, సహస్రనామార్చన, అష్టోత్తర పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వంగూరి భాస్కర్, తురగా చంద్రశేఖర్, ఆలయ కార్యనిర్వహణాధికారి కసుమూరి జానకి రామారావు పాల్గొన్నారు.

మోటారు సైకిలిస్టుకు గాయాలు

ఆకివీడు: మండలంలోని తాళ్లకోడు గ్రామానికి చెందిన చింతా పేతురు శనివారం మధ్యాహ్నం మోటారు సైకిల్‌పై మందపాడు వెళ్తుండగా అజ్జమివరంలోని మదనగోపాలస్వామి ఆలయం వద్ద సమోసాలతో ఆగి ఉన్న సైకిలిస్టును ఢీకొట్టాడు. మధ్యం మత్తులో వాహనాన్ని ఆకివీడు గా నడుపుతూ సైకిల్‌ను ఢీకొట్టడంతో వ్యక్తుల దూరం సిమెంట్ రోడ్డుపై దొర్లుకు పడ్డాడు. దీంతో అతని తలపై, ముఖంపై, ఇతర చోట్ల గాయాలయ్యాయి. బాధితుడిని భీమవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే ఘటనపై ఎలాంటి కేసు నమోదు చేయలేదని పోలీసులు తెలిపారు.

ఎలుకల బెడదతో రైతుల బెంబేలు

- పంటను నాశనం చేస్తున్న మూషికాలు
- సామూహికంగా నిర్మూలన చేపట్టాలని అధికారుల సూచన



వరి పంటను కొరుకుతున్న ఎలుక



ఎలుకలను పట్టడానికి బుట్టలు సిద్ధం చేస్తున్న వేటగాడు

యలమంచిలి: వరి, ఉద్యానవన పంటలకు ఎలుకల బెడద ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా వరి పంటను మూషికాలు ఎక్కువగా నాశనం చేస్తుంటాయి. దాళ్వా సీజన్‌లో ఆకుమడుల దశ నుంచి కుప్పల వరకూ ఈ సమస్య రైతులకు తప్పడం లేదు. దీంతో రైతులు అధికంగా నష్టపోతున్నారు. పంట వేసి నప్పటి నుంచి పంట దిగుబడి వచ్చే వరకు ఎలుకల బెడద ఉంటుంది. ఎలుకలను సమర్థంగా అరికట్టాలంటే రైతులంతా సామూహిక ఎలుకల నిర్మూలన చర్యలు చేపట్టడం వల్లే సాధ్యమని గుర్తించిన వ్యవసాయాధికారులు ఏడాదికి రెండుసార్లు ప్రతి పంటకు సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపడుతున్నారు. వరితో పాటు ఉద్యానవన పంటల్లైన కొబ్బరి, అరటి, కాయకూరల తోటలకు కూడా ఎలుకల బెడద ఉంది. ప్రస్తుతం వరి పంట దుబ్బు చేసి పిలకలు వేసే దశలో ఉంది. ఈ దశలో ఎలుకల వలన కలిగే నష్టం అపారంగా ఉంటుంది. ఎలుకలు నీటి మట్టానికి 6 సెంటీమీటర్ల ఎత్తులో వరి పిలకలను కొరికి వేస్తున్నాయి. దీంతో దిగుబడి తగ్గి రైతులు నష్టపోతున్నారు.

గుర్తించే విధానం..

ఎలుకలు సంచరించే పొలం గట్లపై బొరియలు ఉంటాయి. పొలంలో కొరికి వేసిన వరి పిలకలు, దుబ్బులు పడి ఉంటాయి. పొలంలోని బురదలో ఎలుకల పాదముద్రలు కనిపిస్తాయి. ఎలుకలు విసర్జించిన పదార్థాల ద్వారా వాటి ఉనికిని సులభంగా గుర్తించవచ్చు.

నివారణ చర్యలు

ముందుగా రైతులు తమ పొలం గట్లపై కలుపు మొక్కలను పూర్తిగా తొలగించి శుభ్రం చేసుకోవాలి. రైతు భరోసా కేంద్రాల ద్వారా బ్రొమోడయోలోన్ అనే ఎరను ప్రభుత్వం రైతులకు ఉచితంగా సరఫరా చేస్తుంది. రైతులు ఆ ఎరను తెచ్చుకుని ఎలుకలను నివారించుకోవచ్చు. 480 గ్రాముల నూకలు, 10 గ్రాముల బ్రొమోడయోలిన్ మందు, 10 గ్రాముల నూనెతో 500 గ్రాముల ఎరను తయారు చేయవచ్చు. ఆ ఎర 50 ఎలుక బొరియలకు సరిపోతుంది. మొదటి రోజు ఎలుక బొరియలను గుర్తించి మట్టితో కప్పివేయాలి. రెండో రోజు మట్టితో కప్పిన బొరియలను చూస్తే తెరుచుకున్న బొరియలు కనిపిస్తాయి. ఆ బొరియల వద్ద 10 గ్రాముల బ్రొమోడయోలిన్‌ఎర పొట్లాలను ఉంచాలి. దీంతో ఆ ఎరను తిన్న ఎలుకలు చనిపోతాయి. ఇక రెండవ విధానంలో వేటగాళ్ల చేత ఎలుక బుట్టలు వేయించి ఎలుకలను అరికట్టవచ్చును. అయితే ఈ విధానంలో వేటగాళ్లు ఒక్కో ఎలుకకు రూ.60 వరకూ తీసుకుంటారు. మరొక విధానంలో ఎలుక బొరియలో పొగ పెట్టి ఎలుకలను చంపుతారు. ఇలా చేస్తే ఒక్కో ఎలుకకు రూ.100 తీసుకుంటారు. ఈ రెండు విధానాలు అధిక ఖర్చుతో కూడిన పని కావడంతో రైతులంతా బ్రొమోడయోలిన్ ఎర ద్వారానే ఎలుకల నివారణ చేయడం సులభంగా జరిగే పని అని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. అయితే ఏ విధానంలో చేసినా రైతులంతా సామూహికంగా ఈ పని చేస్తేనే ఎలుకలను సమర్థంగా అరికట్టగలమని వారు చెబుతున్నారు.

సామూహికంగానే సమర్థంగా అరికట్టగలం



వరి పంటకు ఎలుకల బెడద ఎక్కువగానే ఉంటుంది. ఎలుకలను నిర్మూలించడం సాధ్యం కాదు. సామూహికంగా బ్రొమోడయోలిన్ మందును పెట్టడం ద్వారా మాత్రమే సమర్థంగా అరికట్టగలం. దీనిపై రైతులకు ప్రతి ఏడాది అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఎలుకలను అరికట్టడానికి అవసరమైన బ్రొమోడయోలిన్ మందును ప్రతి రైతుకు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఉచితంగా అందజేస్తున్నాం. ప్రస్తుతం ఈ కార్యక్రమం ముమ్మరంగా సాగుతుంది.

– సింగులూరి దేవి, మండల వ్యవసాయాధికారి, యలమంచిలి

గజమాల యాత్రను జయప్రదం చేయాలి

మొగల్తూరు: అంతర్వేది ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతి ఏటా సమర్పిస్తున్న భారీ గజమాల యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం ముత్యాలపల్లిలో మత్స్యకార నాయకులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అంతర్వేది ఆలయ నిర్మాత కొపనాతి కృష్ణమ్మకు, లక్ష్మీ నరసింహ స్వామికి భారీ గజమాలను సమర్పిస్తామన్నారు. భారీ గజమాల యాత్ర ఈ నెల 19న కృష్ణా జిల్లా బంటుమిల్లి మండలం బోరుపల్లిలో ప్రారంభమై బంటుమిల్లి, లక్ష్మీపురం మీదుగా ముత్యాలపల్లి, మొగల్తూరు, నరసాపురం, చించినాడ మీదుగా అంతర్వేదికి చేరుకుంటుందన్నారు.

అంగన్‌వాడీలకు శిక్షణ



సిద్ధాంతంలో అంగన్వాడీల శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న సీడీపీఓ నాయకులు

పెనుగొండ: మండలంలోని సిద్ధాంతంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు సీడీపీఓ ఆధ్వర్యంలో శనివారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరంలో పలు అంశాలపై అంగన్‌వాడీలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీడీపీఓ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజారావ్మోహన్‌రావు, అంగన్‌వాడీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.యూస్స్ లక్ష్మి, డి.కల్యాణి పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



కె.బేతపూడిలో మహిళలతో మాట్లాడుతున్న చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: రాష్ట్రంలో మహిళలందరినీ ఆర్థికంగా వృద్ధిలోకి తీసుకురావడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం నరసాపురం మండలం కె.బేతపూడి గ్రామంలో రూ.20.80 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనం, రూ.14 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, రూ.13 లక్షలతో నిర్మించిన గ్రామ మహిళా సమాఖ్య భవనాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం సర్పంచ్ బెల్లపు రోజారమణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రసాదరాజు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటినుంచి ఇళ్ల పట్టాలు, రేషన్‌కార్డులు తదితర సంక్షేమ పథకాల అమలులో మహిళలకు పెద్దపీట వేశారన్నారు. డ్వాక్రా మహిళలకు ఆసరా పేరుతో రుణమాఫీ, సున్నా వడ్డీ రుణాలు, చేయూతవంటి పథకాలు అమలు చేశామన్నారు. ప్రతి నెలా మహిళా సమాఖ్య భవనంలో మీటింగ్‌లు నిర్వహించుకుని సంఘాలకు సంబంధించి మహిళల సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించుకోవాలని సూచించారు. వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు గాను ప్రతి 2,500 జనాభాకు ఒక వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను నిర్మించామని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చంటి పిల్లలకు, కిషోర బాలికలకు, గర్భిణీలకు పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. అనంతరం వైఎస్సార్ శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం ద్వారా 359మందికి ప్రభుత్వం పత్రాలను ఎమ్మెల్యే ప్రసాదరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, ఎంపీపీ మైలాబత్తుల సోని, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, ఎంపీటీసీ సభ్యురాలు ఇంజేటి రత్న కుమారి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దొంగ మురళీకృష్ణ, యూత్ అధ్యక్షుడు చిన్నిమిల్లి వెంకట్, పులపర్తి ప్రతాప్, కడలి రాంబాబు, ఆకన ఏసు, ఉపసర్పంచ్ జవ్వాది హనుమంతు, ఏఎంసీ మాజీ చైర్మన్ కొల్లాబత్తుల రవి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి కాశీ విశ్వనాథం పాల్గొన్నారు.

సోషల్ మీడియా ప్రతినిధులు పార్టీకి వెన్నెముక



సోషల్ మీడియా సభ్యులకు ఐడీ కార్డు పంపిణీ చేస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: వైఎస్సార్ సీపీకి సోషల్‌మీడియా ప్రతినిధులు వెన్నెముక లాంటి వారని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం తన కార్యాలయంలో పార్టీ సోషల్‌మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడానికి, జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడానికి సోష ల్‌మీడియా ప్రతినిధులు చేసిన కృషి ఎనలేనిదన్నారు. మళ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో సోషల్‌మీడియా విభాగం దురుగ్గా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ విధానాలను రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. సమావేశంలో సోషల్ మీడియా పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ గమిడి మధుబాబు, చదలవాడ మెర్విన్, కొల్లాబత్తుల రాంబాబు, తమదాడ విష్ణు, సోమరాజు భరత్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాళ్లకు శంకుస్థాపన



రామన్నపాలెంలో ఎస్సీ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: రామన్నపాలెంలో పలు కమ్యూనిటీ భవన నిర్మాణాలకు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు శనివారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్, కామదేవ లంకలో బీసీ కమ్యూనిటీ హాల్ పెదపాలెంలో రజక కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యర్రంశెట్టి బుజ్జి, పార్టీ నాయకులు పలివెల శ్రీను, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

పేకాడుతున్న నలుగురి అరెస్ట్

యలమంచిలి: ఆడవిపాలెం గ్రామంలో పేకాడుతున్నారనే సమాచారంతో వారిపై దాడి చేసి శుక్రవారం రాత్రి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై కాకి శివనారాయణ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.41,100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి కృషి



దగ్గులూరులో యానాదులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పాలకొల్లు అర్బన్: మండలంలోని దగ్గులూరు పుంతలో నివాసం ఉంటూ, మెడికల్ కళాశాల నిర్మాణ పనుల దృష్ట్యా గృహాలు ఖాళీ చేసిన యానాదులందరికీ సౌకర్యవంతమైన శాశ్వత సమయంలో పక్కా గృహాలు నిర్మించనున్నట్టు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) హామీ ఇచ్చారు. దగ్గులూరు మంచినీటి చెరువు వద్ద శనివారం యానాదులకు గుడాల గోపి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యానాదుల సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి పాటు పడుతున్నారన్నారు. మళ్లీ ఆయనే సీఎం కావాలని ప్రతి ఒక్కరూ కోరుకోవాలన్నారు. ముందుగా ఏకలవ్యుడు విగ్రహానికి గోపి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విశ్వనాథం కనకభద్రం, ఉప సర్పంచ్ విశ్వనాథం పేరయ్య, పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, పార్టీ మండల గౌరవాధ్యక్షుడు ఎం వైకుంఠరాజు, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు మేసనపల్లి నరేష్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రావి సర్వేశ్వరరావు, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు గుమ్మాపు పెద్దిరాజు, మండల సచివాలయ కన్వీనర్ పార్ని వెంకటరత్నం, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ తండా రాజశేఖర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

హిమోగ్లోబిన్ పరీక్షలపై అవగాహన



హిమోగ్లోబిన్ పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించడం వల్ల శరీరంలో రక్తశాతం వివరాలు సులువుగా తెలుసుకోవచ్చని మాస్టర్ ట్రైనర్ రేలంగి వెంకట్ అన్నారు. పాలకొల్లు మండలం లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యలమంచిలి, దొడ్డిపట్ల, మేడపాడు, లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీలకు హిమోగ్లోబిన్ పరీక్షల నిర్వహణపై శనివారం అవగాహన కల్పించారు. శరీరంలో 11 శాతం ఉంటే రక్తహీనత లేనట్లుగా భావించాలన్నారు. అలాగే 10 నుంచి 10.9 ఉంటే తేలికపాటి రక్తహీనత సమస్య ఉన్నట్లున్నారు. అలాగే 7 శాతం ఉంటే తీవ్రమైన రక్తహీనతతో బాధపడుతున్నట్లు గుర్తించాలన్నారు. వీరు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశ వర్కర్లు ద్వారా ఐరన్ మాత్రలు అందించి రక్తశాతం పెరుగుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డి.వనకుమార్, రేలంగి సుబ్రహ్మణ్యం, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, పీహెచ్‌ఎన్ పి.ఎలిజబెత్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్ నిర్వహణ అభినందనీయం



పాలకొల్లు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మద్దాల సోదరులను సత్కరిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: ఐటీ వల ఉత్తుపల్లి మాంటిస్సోరి స్కూల్‌లో మెగా సైన్స్‌ఫెయిర్ నిర్వహణ అభినందనీయమని రోటరీ క్లబ్ అధ్యక్షుడు పెనుమాక రామమోహన్‌రావు అన్నారు. సైన్స్ ఫెయిర్ నిర్వహించిన నలుగురికలను సొంతం చేసుకున్న సందర్భంగా రోటరీ పూర్వ అధ్యక్షులు మద్దాల రాంప్రసాద్, మద్దాల వాసులను రోటరీ క్లబ్ సభ్యులు శనివారం సత్కరించారు. రోటరీ క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్యదర్శి రావాడ సతీష్, అసిస్టెంట్ గవర్నర్ ఇమ్మిడి రాజేష్, క్లబ్ మాజీ అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, షేక్ పీర్ సాహెబ్, మైగాపుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పితాని వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి



ఆచంటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పెనుగొండ: మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ఇకరులపై బురద జల్లేటప్పుడు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ హితవు పలికారు. శనివారం ఆచంటలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాదయాత్ర పేరుతో తిరుగుతూ మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజుపై లేనిపోని ఆరోపణలు చేయడం పితానికి అవివేకానికి నిదర్శనమన్నారు. ఆటో ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు చనిపోతే తక్షణమే మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు స్పందించి ప్రమాదం జరిగిన వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి, చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించి, మృతదేహాలు పొదవకుండా రెండు ఫ్రీజర్ బాక్సులు ఏర్పాటు చేశారన్నారు. పాలకొల్లు ఆసుపత్రిలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు పరామర్శ ఫొటోలను చూపుతూ పచ్చబాజ్జి చెప్పిన మాటలు నమ్మి శ్రీరంగనాథరాజుపై ఆరోపణలు చేయడం మానుకోవాలని ఖండించారు. నిత్యం కుల రాజకీయాలు తప్ప మరో పని లేదా? అంటూ ప్రశ్నించారు. గతంలో చేసిన అవినీతిపై ప్రశ్నిస్తుంటే, శ్రీరంగనాథరాజుపై అవినీతి ఆరోపణ ముద్రవేయడానికి యత్నిస్తూ అబాసుపాలవుతున్నారన్నారు. ఈఎస్ఐ స్కాం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునన్నారు. స్కాంకు పాల్పడకపోతే మీ తనయుడు ఇతర రాష్ట్రానికి ఎందుకు పారిపోయారో? సమాధానం చెప్పాలన్నారు. పితాని పదిహేను సంవత్సరాల్లో చేయని అభివృద్ధిని ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు నియోజకవర్గంలో చేశారన్నారు. ప్రజలు తిరిగి తనను గమనిస్తున్నారన్నారు. కమీషన్ల పేరుతో నానా ఇబ్బందులు పెట్టి ఇపుడు అవినీతిపై మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో పితాని ఓటమి ఖాయమని, శ్రీరంగనాథరాజు అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కోట సరోజిని వెంకటేశ్వరరావు, జక్కంశెట్టి చంటి, వేమవరం ఉప సర్పంచ్ కొండేటి సురేష్, పెచ్చెట్టి సత్యనారాయణ మన్నే సుబ్బారావు, కుక్కల కిరణ్, వేమన అప్పారావు, కేరాజారావు, పెచ్చెట్టి రామారావు, పుచ్చకాయల నాగార్జున, పోలిశెట్టి వనమరాజు పాల్గొన్నారు.

పీవీకు భారతరత్నపై హర్షం



పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

నరసాపురం రూరల్: భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న పురస్కారాన్ని ప్రకటించడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం నరసాపురం మండలం వేములదీవి గొంది మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు రాజశ్రీ పీవీ నరసింహారావు జీవిత చరిత్రను, విశిష్టతను విద్యార్థులకు వివరించారు.